తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం ఆసిఫాబాద్
మహబూబాబాద్
మంగళవారం
18 ఫిబ్రవరి 2025
పేజీలు : 08



# పకడ్బందీగా ఇంటర్ పరీక్షల నిర్వహణ

- వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద..
- మార్చి 5 నుండి 25 పరీక్షా కేంద్రాల్లో వార్షిక పరీక్షలు




**వరంగల్ ప్రతినిధి, ఫిబ్రవరి 17(జనంసాక్షి) :** జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలు నిర్వహించడానికి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. సోమవారం వరంగల్ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణితో కలెక్టర్ కలసి ఇంటర్మీడియట్ పరీక్షల మార్చి 5 నుండి నిర్వహణకు సంబంధిత అధికారులు,ఆయా శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జనరల్, వొకేషనల్ ఇంటర్ పరీక్షలు మార్చి 5 నుంచి 25 వరకు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు జరుగుతాయన్నారు.జిల్లా వ్యాప్తంగా 26 పరీక్షా కేంద్రాల్లో ప్రథమ సంవత్సరం జనరల్ 4967, ఒకేషనల్ 848 మొత్తం 5815 విద్యార్థులు, ద్వితీయ సంవత్సరం జనరల్ 5739, ఒకేషనల్ 767 మంది మొత్తం 6506 విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పరీక్షలు రాసేలా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. విద్యార్థులు ఒక గంట ముందుగా పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని సూచించారు. సెంటర్లలో మాస్ కాపీయింగ్, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పరీక్షల సమయంలో విద్యార్థులు ఒత్తిడికి లోనుకాకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు వారికి ధైర్యం చెప్పాలని అన్నారు. విద్యార్థులకు ఏమైనా సందేహాలుంటే టోల్ ఫ్రీ నెం. 9240205555 నెంబరును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వార్షిక పరీక్షలకు గాను అన్ని పరీక్షా కేంద్రాల్లోని గదుల్లో డ్యుయల్ డెస్కులు, గాలి, నీరు, విద్యుత్, ఫ్యాన్లు, నీటి వసతి మరియు సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పరీక్ష నిర్వహణ అనంతరం సమాధాన పత్రాలను సరిగా సీల్‌చేసి పోస్టల్ ద్వారా తరలించే ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని అన్నారు. పరీక్ష కేంద్రాలకు విద్యార్థులు సరైన సమయంలో చేరుకునే విధంగా బస్సులు నడపాలని ఆర్టీసీ అధికారులను కలెక్టర్ సూచించారు. పరీక్ష కేంద్రాల్లో నిరంతారాయ విద్యుత్తు సరఫరా, బిఎస్ ఎన్ ఏల్ ఇంటర్నెట్, వైద్య ఫస్ట్ ఎయిడ్ శిబిరం, ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో డి ఆర్ ఓ విజయలక్ష్మి, జిల్లా ఇంటర్మీడియట్ ఆధికారి శ్రీధర్ సుమన్, డిఆర్డీఓ కౌసల్యాదేవి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, డీఎంహెచ్‌వో డాక్టర్ సాంబశివరావు,విద్యుత్తు, ఆర్టీసీ, పోలీసు, పోస్టల్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# డబ్ల్యూడిసి నిధులపై ఏపీడీ విచారణ?

- సిసి, సిఏలతో రహస్య సమావేశం
- షోకాజ్ ఇచ్చిన చర్యలు శూన్యం



**మల్హర్, ఫిబ్రవరి 17(జనంసాక్షి) :** భూపాలపల్లి జిల్లా మల్హర్ రావు మండలంలోని శ్రీలక్ష్మి మండల సమాఖ్య సెర్ఫ్ డబ్ల్యూడిసి నిధుల గ్రౌండింగ్ ఆలస్యంపై సోమవారం భూపాలపల్లి జిల్లా ఏపిడి గోవింద జాదవ్ విచారణ జరిపినట్లు సమాచారం.అయితే ఈ విచారణ సిసి,సిఏలతో కార్యాలయంలో రహస్య సమావేశం నిర్వహించడంపై ఆంతర్యమేమిటో కానరాలేదు.ఇందుకు సాక్షాత్తు నిదర్శనం సమావేశం ఫొటోస్ బయటకు పొక్కకుండా చూడటమే.ఏపీఎం కమల నిర్లక్ష్యంగా డబ్ల్యూడిసి మండలంలోని పలు గ్రామాల్లోని ఎస్సీ ఎస్టీ పేద మహిళ సంఘాల సభ్యులకు ఆదాయం సమకూర్చే సదుద్దేశంతో 2022-23లో కేంద్ర ప్రభుత్వం వడ్డీ లేని రుణాలైన డబ్ల్యూడిసి రూ.1.79 కోట్ల నిధులను ఏపిఎం మూడు నెలల్లో గ్రౌండింగ్ చేసి యూనిట్లు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలి కానీ ఏపిఎం గత రెండేళ్లుగా అట్టి నిధులను గ్రౌండింగ్ చేయకుండా నిర్లక్ష్యం చేయడంతో ఇటీవల జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు డిఆర్డీఓ షోకాజ్ నోటీసులు జారీ చేశారు. దీంతో ఉరుకుల పరుగులతో ఒకే రోజులో ఆయా గ్రామాల ఎస్సీ, ఎస్టీ నిరుపేద మహిళలకు రుణాలు మంజూరు చేసినట్లు తెలుస్తోంది. కాగా ఏపిడి గోవింద్ జాదవ్ కొయ్యూరు శ్రీలక్ష్మి మండల సమాఖ్య సెర్ఫ్ లో ఏపిఎం తో పాటు సెర్ఫ్ సిబ్బందితో రహస్య విచారణ జరిపడం పట్ల దాగి ఉన్న ఆంతర్యం ఏమిటన్నది ప్రశ్నార్థకంగా మారింది

## నివేదికను కలెక్టర్ కు అందజేస్తాం...


రూ.1.79 కోట్ల డబ్ల్యూడిసి నిధులను విఏఓ సమైక్య గ్రూపు మహిళలకు అందజేయడంలో ఆలస్యంపై సోమవారం కొయ్యూర్ ఐకెపి కార్యాలయంలో ఎపిఎం,సిసి,సీఏ లతో విచారణ చేపట్టాం. ఇప్పటి వరకు గ్రామ సమైక్య సంఘాలకు నిధులు గ్రౌండింగ్ చేసినట్లుగా తెలిపారని,ఈ నివేదికను కలెక్టర్ కు అందజేస్తామని ఎపిడి తెలిపారు. డబ్ల్యూడిసి నిధుల వడ్డీ సైతం మండల సమాఖ్యలోనే జమైనట్లుగా తెలిపారు.

# విద్యార్థిపై దాడి

- వీడియో తీసి ఇన్‌స్టాలో అప్‌లోడ్
- ఏడుగురు సహ విద్యార్థుల దాష్టీకం



**చెన్నూర్, ఫిబ్రవరి 17 (జనం సాక్షి) :** పట్టణంలోని ఆస్నాద్ రోడ్ లో గల మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులు ఒక విద్యార్థిని ఏడుగురు తోటి విద్యార్థులు కలిసి కొడుతూ వీడియో తీసి ఇన్స్టాలో అప్లోడ్ చేశారు. ఈ విషయం ఆలస్యంగా తల్లిదండ్రులకు తెలియడంతో బాధితుని తండ్రి పాఠశాల ముందు నా కొడుకును కొట్టిన విషయం తల్లిదండ్రులకు తెలిపితే చంపేస్తా మనీ బెదిరిస్తున్నారన మనోజ్ తండ్రి పాఠశాల ముందు బైఠాయించి నిరసన తెలపడం జరిగింది. దీనికి సంబంధించి పాఠశాల యజమాన్యం ప్రిన్సిపాల్ నిలదీస్తే అంతు



పొంతులేని సమాధానాలు తెలుపుతున్నారని అన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ ,వార్డెన్లకు తెలవకుండా ఇలా ఐదవ సారి జరగడం ఏంటి అని ప్రిన్సిపాల్ ను ప్రశ్నించడంతో వాచ్మెన్ సస్పెండ్ చేస్తామని పై అధికారులకు ఈ విషయాన్ని తెలియపరుస్తానని ప్రిన్సిపల్ దాటవేస్తూ నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పాఠశాల యజమాన్యంపై తగు చర్యలు తీసుకొని ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా చూడాలని కోరారు.

# బాధితులకు అండగా భరోసా సెంటర్

- జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే




**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** బాధిత మహిళలు, బాలికలకు భరోసా సెంటర్ అండగా నిలుస్తుందని, జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని భరోసా కేంద్రం వార్షికోత్సవం సందర్భంగా సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా ఎస్పి మాట్లాడారు. భరోసా కేంద్రం, హింస, లైంగిక బాధిత మహిళలకు, బాలికలకు వైద్యం, కౌన్సెలింగ్, లీగల్ ఇతర రకాల సేవలు అందిస్తుందని, బాధితులకు అండగా ఉంటూ మనోధైర్యం కల్పిస్తుందన్నారు. భరోసా కేంద్రం ద్వారా బాధిత మహిళలకు న్యాయం జరిగేలా కృషి చేస్తుందని పేర్కొన్నారు. భరోసా సహాయ కేంద్రాలు సమగ్రమైన సహాయాన్ని అందించడానికి, అలాగే హింసకు గురైన మహిళలకు పోలీస్‌స్టేషన్‌లకు, ఆసుపత్రు లకు దూరంగా సురక్షితమైన వాతావరణంలో చేయూత అందించడానికి ఏర్పాటు చేయబడ్డాయన్నారు. హింస, లైంగిక వేధింపులకు గురైన పిల్లలు, స్త్రీలకు రక్షణ కల్పించడమే భరోసా కేంద్రాల లక్ష్యమన్నారు. లైంగిక వేధింపులకు గురైన బాధిత మహిళలకు, బాలికలకు సంబంధించిన కేసు పోలీసు స్టేషన్‌లో నమోదు కాబడిన సమయం నుంచి బాధితులకు అండగా ఉంటూ వారి మానసిక పరిస్థితి గురించి తెలుసుకుంటూ వారికి భరోసా కల్పిస్తూ, భరోసా సెంటర్ల గురించి అవగాహన కల్పిస్తున్న సిబ్బందిని ఎస్పీ కిరణ్ ఖరే అభినందించారు. భరోసా కేంద్రంలో పనిచేస్తున్న ఉద్యోగినుల సమస్యలను ఎస్పీ అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి డీఎస్పీ సంపత్ రావు, భూపాలపల్లి సీఐ నరేష్ కుమార్, ఎస్సై స్వప్న కుమారి, భరోసా కో - ఆర్డినేటర్ వి. మానస, లీగల్ అడ్వైజర్ కే. అఖిల, సపోర్ట్ పర్సన్స్ రమ్య, తులసి, సుజాత, ఏఎన్ఎం హారిక, రిసెప్షనిస్ట్ శిరీష పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు



**చిట్యాల, ఫిబ్రవరి 17 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర సాధకుడు మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన వేడుకలు మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు అల్లం రవీందర్ కేక్ కట్ చేసి, మిఠాయి పంచుకుంటూ సంబరాలు జరుపుకున్నారు. పటాసులు కాల్చుతూ జై బీఆర్ఎస్ , జై కేసీఆర్, అంటూ నినాదించారు. అనంతరం మండల కేంద్రంలోని చిట్యాల సివిల్ దవఖానాలో రోగులకు, బాలింతలకు పండ్లు, బ్రెడ్ పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ జెడ్పిటిసి గొర్రె సాగర్ పాల్గొని మాట్లాడారు.రాష్ట్రం కోసం ప్రాణత్యాగానికి సిద్ధపడి రాష్ట్రం సాధించారని తెలిపారు. ప్రాంత అభివృద్ధి, అన్నివర్గాలకు సమన్యాయం చేసిన ఘనత కేసీఆర్‌కే దక్కిందని తెలిపారు. తెలంగాణ ప్రజలు కన్న కలలు సాకారం కావాలంటే రాబోవు రోజుల్లో కేసీఆర్ మళ్లీ అధికారంలోకి రావాలని ఆకాక్షించారు. భగవంతుడి ఆశీర్వాదంతో నిండు నూరేళ్లు చల్లగా, ఆయురోగ్యాలతో ఉండాలని కొనియాడారు .ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కొత్తూరి రాజిరెడ్డి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పిట్ట సురేష్ బాబు, మండల యూత్ అధ్యక్షులు టౌటం నవీన్, మహిళా అధ్యక్షురాలు ఈర్ల మల్లక్క, శ్రీదేవి , ఎరుకొండ రాజేందర్ ,మడికొండ రవీందర్ రావు, కత్రేవుల కుమార్, సాద మల్లయ్య, నాగరాజు, పాండ్రాల వీరస్వామి, చిలుముల రమణా చారి,దుదిపాల తిరుపతి రెడ్డి, పెరుమండ్ల రవీందర్, ఏరుకొండ రఘు,వెంకట్ నాయక్ , పల్లే శశిధర్ రెడ్డి, దామర రాజు, రాకేష్, భానోత్ శ్రీనివాస్ నాయక్, పోషాల రాజు, నరేష్ , మొగిలి, కట్టేకొల్ల పెద్ద రాజు, సాదా రాజు, కూస ప్రశాంత్, కట్కూరి రాజేందర్, అశోక్, ప్రశాంత్, పార్టీ నాయకులు, మహిళా నాయకులు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ కట్టడాలపై మున్సిపాలిటీ కొరడా

- టాస్క్ ఫోర్స్ టీంతో అక్రమ కట్టడం తొలగింపు





**అదిలాబాద్ ప్రతినిధి (జనంసాక్షి) :**టోల్ ఫ్రీ నంబర్‌కు అక్రమ కట్టడాలపై పిర్యాదులు రావడంతో పట్టణంలో టాస్క్ ఫోర్స్ ఆధ్వర్యంలో వాటిని తొలగించడానికి సిద్ధమౌతున్నారు. పట్టణంలో అక్రమ కట్టడాలపై మున్సిపాలిటీ అదికారులు టాస్క్ ఫోర్స్ టీంతో కొరడా ఝులిపిస్తున్నారు. పట్టణంలో గత కొన్ని సంవత్సరాల నుంచి కొంత మంది భూ కబ్జాదారులు ప్రభుత్వ స్థలాలను యదేచ్చగా ఆక్రమించుకుని భయం లేకుండా అక్రమ కట్టడాలు నిర్మిస్తున్నారు. దీంతో ప్రభుత్వ స్థలాలు కనుమరుగు అవుతున్నాయి. ఈ దందా రోజ రోజు కు పెరిగి పోతుండడంతో వాటిని అరికట్టేందుకు జిల్లా కలెక్టర్ రాజార్షి షా ముఖ్య అధికారులతో కలిసి ఇటీవల సమావేశాన్ని ఏర్పాటు చేసి టాస్క్ ఫోర్స్ టీమ్‌ను ఏర్పాటు చెయ్యడం జరిగింది. ఇందుకోసం ఎవరైనా పట్టణంలో అక్రమ కట్టడాలు నిర్మిస్తున్నట్లు జరిగితే భూకబ్జా, ఆక్రమణలపై ఫిర్యాదుల స్వీకరణకు ప్రత్యేకంగా టోల్ ఫ్రీ నంబర్ ను మున్సిపాలిటీ కార్యాలయంలో 9492164153 ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా పట్టణంలోని krk కాలనీలో అక్రమ కట్టడంను నిర్మిస్తున్నట్లు సోమవారం టోల్‌ఫ్రీ నంబర్‌కు ఫోన్ రావడంతో వెంటనే టాస్క్ ఫోర్స్ టీమ్ అక్కడకు వెళ్లి అక్రమ కట్టడంను పూర్తిగా తొలగించారు.

# కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక బడ్జెట్‌ను నిరసిద్ధం




**వరంగల్ ఎంజీఎం, ఫిబ్రవరి 17(జనంసాక్షి):** కేంద్రంలోని మోడీ ప్రభుత్వం పార్లమెంట్లో ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను నిరసిస్తూ ఈనెల 18, 19 తేదీలలో దేశవ్యాప్తంగా ఆందోళన చేపట్టాలని కమ్యూనిస్టు పార్టీల పిలుపుమేరకు వరంగల్ జిల్లా కమ్యూనిస్టు,విప్లవ పార్టీల సమావేశం ఈరోజు శివనగర్ సిపిఐ తమర భవన్‌లో న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు రాచర్ల బాలరాజు అధ్యక్షతన జరిగింది.సమావేశంలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ గతంలో మాదిరిగానే మోడీ ప్రభుత్వం ప్రజల అవసరాలకు అనుగుణంగా బడ్జెట్లో కేటాయింపులు చేయకుండా ఇంకా తగ్గించి సంపన్నులకు రాయితీలు కల్పించిందని ఇది ప్రజా వ్యతిరేక బడ్జెట్ అని సమావేశంలో పాల్గొన్న నాయకులు విమర్శించారు.వ్యవసాయ ఉత్పత్తులకు మద్దతు ధర లేదు, భారత ప్రభుత్వ రంగ సంస్థ ఎల్ఐసి పూర్తిగా ప్రైవేటీకరణ చేయడం,గ్రామీణ ఉపాధి హామీ పథకంకు నిధులు తగ్గించడం,వైద్య విద్యా రంగాలకు రంగాలను నిర్లక్ష్యం చేయడం, ప్రజా పంపిణీ వ్యవస్థకు సబ్సిడీలు తగ్గించడం మొదలగు ప్రజా ద్రోహ విధానాలను మోడీ ప్రభుత్వం బడ్జెట్లో ప్రవేశపెట్టిందని వారు ఆరోపించారు.దేశంలోని 200 మంది శతకోటీశ్వరులపై సంపద పన్ను ప్రవేశపెట్టాలని, కార్పొరేట్ సంస్థలపై పన్ను పెంచాలని కేంద్ర ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు.మోడీ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలు నిరసిస్తూ ఈ నెల 19వ తేదీన వరంగల్ హెడ్ పోస్ట్ ఆఫీస్ సెంటర్లో ఉదయం 11 గంటలకు జరిగే నిరసన కార్యక్రమంను జయప్రదం చేయాలని వారు కోరారు.ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి మేకల రవి,సహాయ కార్యదర్శి పనాస ప్రసాద్, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నలిగంటి రత్నమాల,ఎంసిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నర్రా ప్రతాప్,సి పిఐఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి అక్కినపల్లి,యాదగిరి ఆర్ ఎస్ పి జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్,ఎస్ యు సి ఐ( సి) నాయకులు సత్యనారాయణ పాల్గొన్నారు.

# హమాలీ కార్మికుని కుటుంబానికి 10 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించాలి

- సిపిఐ ఎంఎల్
- లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్



**చిట్యాల,(జనంసాక్షి) :**మండల కేంద్రంలో దళిత కుటుంబానికి చెందిన ఆరేపల్లి ఎల్లయ్య గత 25 సంవత్సరాలుగా సివిల్ సప్లై అమాలి కార్మికుడిగా పని చేస్తున్నాడు. ఇటీవల అనారోగ్యం బాగా లేక మృతి చెందారు . కాగా బాధిత కుటుంబాన్ని సోమవారం సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్ పరామర్శించి తమ సంతాపం తెలిపారు. అనంతరం ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎల్లయ్య సతీమణి వినోద, వారి ముగ్గురు కూతుళ్లు కు ఆధర్య పడవద్దని ధైర్యంగా ఉండాలని అన్నారు. హమాలి వృత్తినే నమ్ముకుని 25 సంవత్సరాలుగా తన కుటుంబాన్ని పోషించుకుంటున్న ఎల్లయ్య మరణం ఆ కుటుంబానికి తీరని లోటు అని, పెద్దదిక్కు కోల్పోయిన కుటుంబానికి జిల్లా కలెక్టర్ స్పందించి ఆ కుటుంబానికి 10 లక్షల ఎక్స్ గ్రేషియాఇవ్వాలని ,ఆర్థికంగా చితికిపోయిన కుటుంబాన్ని ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ జిల్లా నాయకుడు రామ్ రామచంద్ర మాదిగ, సిపిఐ ఎంఎల్ జిల్లా కమిటీ సభ్యులు ఆకునూరు జగన్, పాల్గొన్నారు.

# ఎంఎల్‌ఏను కలిసిన మాల సంగం నాయకులు



**అదిలాబాద్ ప్రతినిధి, (జనంసాక్షి) :** మాల సంక్షేమ సంఘం ఆదిలాబాద్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో సోమవారం పాయల్ శంకర్‌ను కలిసి యస్ సి వర్గీకరణ అంశంపై ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని పునఃసమీక్షించాలని ఏంఎల్‌ఏకు వివరించారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 2014 నుండి 2024 రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అమలు చేయబడిన పథకాలు విద్యా, ఉద్యోగం స్వయం ఉపాధి, దళిత బంధు, దళిత బస్తి, రాజకీయ అన్ని రంగాలలో మాలలకు మాల ఉప కులాలకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. ఎస్సీ వర్గీకరణను పునః సమీక్షించి 2024 జనాభా లెక్కల ప్రకారం మాలలకు న్యాయం జరిగే విధంగా ఎంపారికల్ డాట సేకరించి రాజ్యాంగబద్ధంగా వర్గీకరణ చేయాలని మాల సంక్షేమ సంఘం ఆదిలాబాద్ జిల్లా శాఖ తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కొప్పుల రమేష్ నాయకులు పాశం రాఘవేంద్ర, మేకల మల్లన్న,బేర దేవన్న, సింగరి అశోక్, బబ్బిలి సుధాకర్, సూరం భగవాన్లు, దాసరి బాబన్న, రాళ్ల బండి శంకర్, తొగరి ప్రకాష్, అయిత పొచ్చన్న, మలపతి సుభాష్, కాడే స్వామి, మేదరి స్వామి తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మిత్రులు



**శాయంపేట, సెప్టెంబర్ 17 (జనంసాక్షి):** శాయంపేట మండలం ప్రగతి సింగారం గ్రామంలో ఇటీవల తీవ్ర అనారోగ్యంతో అకాల మరణం చెందిన మాదారపు రమేష్ కుటుంబాన్ని పరామర్శించిన పదవ తరగతి 2000 సంవత్సరం బ్యాచ్ స్నేహితులు వారి కుటుంబానికి 25కిలోల బియ్యం ఆర్థిక సాయం అందించారు. బీదరికంలో ఉన్న రమేష్ కుటుంబ నేపథ్యాన్ని తెలుసుకుని మిత్రులందరుకలిసి తమ వంతు సహకారంగా వారి కుటుంబానికి 20వేల రూపాయలు మరియు 25కిలోల బియ్యాన్ని వారి కుటుంబానికి అందజేశారు.ఇంకా ఎలాంటి సాహయసాకారమైన అందించడానికి సిద్ధంగా ఉన్నామని, పిల్లలు గుండె ధైర్యంతో ఉండాలని మనోధైర్యం నింపారు. ఈ కార్యక్రమానికి మిత్రులు ఎస్.కె గౌస్, గోల్కొండ బుచ్చన్న, ఆకుతోట పూర్ణచందర్, మోకిడే మహేందర్, బయగాని సురేందర్, బయగాని రాజు, చింతనిప్పుల రమేష్, నూటంకి సతీష్, పోతు సుమలత రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ





**శాయంపేట ఫిబ్రవరి 17 (జనంసాక్షి):**శాయంపేట మండలం కొప్పుల గ్రామంలో శ్రీలక్ష్మి, భూలక్ష్మి సమేత సీతలాంబ(బొడ్రాయి) మరియు శ్రీ పోచమ్మ తల్లి విగ్రహాల ప్రతిష్ఠాపన మహోత్సవ వేడుకలు జరుగుతున్నాయి. కాగా సోమవార0 జరిగిన ప్రతిష్ఠాపన మహోత్సవంలో ముఖ్య అతిథిగా భూపాలంపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు. ఎమ్మెల్యేకు గ్రామస్తులు, ఆలయ కమిటీ నిర్వాహకులు, కాంగ్రెస్ నేతలు డప్పుచప్పుళ్లు, పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. శ్రీలక్ష్మి, భూలక్ష్మి సమేత సీతలాంబ(బొడ్రాయి) మరియు శ్రీ పోచమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు. కొప్పుల గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, గ్రామాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు తన వంతుగా కృషి చేస్తానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కేసీఆర్ మీద అభిమానంతో రక్తదానం



**నెరడిగొండ,(జనంసాక్షి):**తెలంగాణ రాష్ట్రంలో ఇంకా మరోమారు కేసీఆర్ ముఖ్యమంత్రిగా రావాలని ప్రజలు కోరుతున్నారని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. సోమవారం రోజు నతెలంగాణ రాష్ట్ర సాధకులు బంగారు తెలంగాణ నిర్మాత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకల్ని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ నివాసం వద్ద ఘనంగా నిర్వహించారు. రక్తదాన శిబిరానికి ఏర్పాటు చేశారు.కేసీఆర్ మీద అభిమానంతో రక్తదానం చేయడానికి నాయకులు వికలాంగులు అభిమానులు రైతులు భారీ ఎత్తున తరలివచ్చారు.రక్తదానం చేస్తూ ప్రతీ ఒక్కరు కేసీఆర్‌కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ తాను నిర్వహించిన రక్తదాన శిబిరానికి భారీ స్పందన వచ్చిందని నియోజకవర్గంలోని మారుమూల ప్రాంతాల నుండి వందల్లో మంది రక్తదానం చేశారని,దీన్ని బట్టి తెలంగాణలో ఇంకా ప్రజలు కేసీఆర్ ముఖ్యమంత్రిగా మరోసారి రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు కోరుకుంటున్నారని పేర్కొన్నారు.

## అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



**బెల్లంపల్లి, ఫిబ్రవరి 17, (జనంసాక్షి) :** అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి సోమవారం కాంగ్రెస్ నాయకులు ఆర్థిక సాయం అందించారు. బెల్లంపల్లి మండలం బట్వాన్ పల్లి గ్రామం చర్చి కాలనీలో ఆదివారం షార్ట్ సర్క్యూట్ తో ఇడిగిరాల బీమయ్య ఇల్లు దగ్ధం అయిన విషయం విధితమే కాగా అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి ఆసరా నిలిచారు కాంగ్రెస్ నాయకులు. అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన కుటుంబానికి బెల్లంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగతి సత్యనారాయణ, బట్వాన్ పల్లి తాజా మాజీ సర్పంచ్ రాంటెంకి నిర్మల హరికృష్ణ 12500 నగదు అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అగ్ని ప్రమాదంలో ఇంట్లోని నిత్యవసర సరుకులు, దుస్తులు, బంగారు ఆభరణాలు, నగదు, కళాశాల సర్టిఫికెట్లు అన్ని కాలి బూడిద అయ్యాయని, అలాంటి కుటుంబానికి అందరు అండగా నిలవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ప్రభుత్వం తరపున అన్ని విధాలా ఆదుకుంటామని వారు హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో కాలనీ వాసులు పాల్గొన్నారు.

## కేసీఆర్ జన్మదిన వేడుకలు



**బెల్లంపల్లి, ఫిబ్రవరి 17, (జనంసాక్షి) :**బెల్లంపల్లి పట్టణంలోని బిఆర్ఎస్ కార్యాలయంలో సోమవారం తెలంగాణ రాష్ట్ర మొట్ట మొదటి ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలు బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కెసిఆర్ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి, మొక్కలు నాటారు. ఈసందర్భంగా మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య మాట్లాడుతూ కేసీఆర్‌కు ప్రజల ఆశీర్వాదం ఎల్లవేళలా ఉంటుందని, ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని, ముఖ్యంగా ఇంకా ఎన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని, ఆయనకు బెల్లంపల్లి నియోజకవర్గ ప్రజల తరపున పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల సుదర్శన్, టౌన్ ప్రెసిడెంట్ నూనెటి సత్యనారాయణ, బిఆర్ఎస్వీ జిల్లా ప్రెసిడెంట్ బడికెల శ్రావణ్, మాజీ ఎంపీపీ సుభాష్ రావు, టౌన్ యూత్ ప్రెసిడెంట్ సబ్బాని అరుణ్, టౌన్ మైనారిటీ ప్రెసిడెంట్ అలీ, పట్టణ నాయకులు ఆవుల కొమరయ్య, సుందర్ రావు, సాజిద్, ఖలీల్, పాషా, కలీం, ఖలీల్, కొమ్మెర లక్ష్మణ్, మల్లయ్య, మణి, మహేష్, సురేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భాదిత కుటుంబాలకు అండగా ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్



**రాయపర్తి,(జనంసాక్షి):** మం డలంలోని బాలు నాయక్ తండాలో వివిధ కారణాలతో అనారోగ్యా నికి గురై మృతి చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు భూక్యా హర్యా, రాము,బానోత్ పన్నా, రవి కుటుంబాలను మాజీ మంత్రి,పాలకుర్తి నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు,ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ అధినేత, బీఆర్ఎస్ జిల్లా పార్టీ నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి సోమవారం పరామర్శించి,ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి,జెడ్పిటిసి రంగు కుమార్,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,మాజీ సర్పంచ్‌లు జగన్,నలమాస సారయ్య,పార్టీ నాయకులు ఎలమంచి శ్రీనివాసరెడ్డి,మధుకర్ రెడ్డి,దేవేందర్ రెడ్డి, కోల సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## నెన్నెలలో కెసిఆర్ జన్మదిన వేడుకలు



**బెల్లంపల్లి, ఫిబ్రవరి 17, (జనంసాక్షి) :** బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండల కేంద్రంలో సోమవారం బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన వేడుకలు మాజీ మండల కో ఆప్షన్ సభ్యుడు ఇబ్రహీం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచి సంబరాలు చేసుకున్నారు. ఈకార్యక్రమంలో కీర్తి రాంసాగర్, సింగతి సత్యనారాయణ, మోబిన్ షరీఫ్, దుర్గం కృష్ణస్వామి, గాజు ప్రవీణ్, పల్ల మహేష్, బాపు, కొండపర్తి ఆశయ్య, బాపులాల్, తాజ్, రాము, లక్ష్మణ్, సర్వర్ పాషా, పవన్, మల్లేష్, దేవరాజ్, టైసన్, వంశీ, దీపక్, జీవన్, మురళి, రాజేష్, రాకేష్, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భక్తుల కల నెరవేరనుంది





**బెల్లంపల్లి, ఫిబ్రవరి 17, (జనంసాక్షి) :** బుగ్గ రాజరాజేశ్వర స్వామి భక్తుల కల నెరవేరనుందని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ అన్నారు. సోమవారం ఆయన బెల్లంపల్లి పట్టణం నుంచి బుగ్గ రాజరాజేశ్వర స్వామి దేవాలయానికి ప్రారంభమైన రోడ్డు పనులను పరిశీలించారు. అనంతరం బుగ్గ రాజరాజేశ్వర స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయంలో ప్రతి సోమవారం చేపట్టే అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు వడ్డించారు. భక్తులతో కలిసి భోజనం చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే వినోద్ మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న బుగ్గ దేవాలయానికి రోడ్డు సౌకర్యం కల నెరవేరనుందని అన్నారు. రోడ్డు నిర్మాణానికి అటవీ శాఖ అడ్డంకులు పెట్టినప్పటికి అన్నింటిని అదిగమించి రోడ్డు పనులు ప్రారంభించుకున్నామని అన్నారు. శివరాత్రి నాటికి రోడ్డు నిర్మాణ పనులు పూర్తయ్యేలా అన్ని చర్యలు తీసుకున్నామని అన్నారు. నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, పాడిపంటలతో, అష్ట ఐశ్వర్యాలతో ఉండాలని స్వామి వారిని వేడుకున్నట్లు ఎమ్మెల్యే వివరించారు. ఆయన వెంట బెల్లంపల్లి మున్సిపల్ తాజా మాజీ చైర్ పర్సన్ జక్కుల శ్వేత, టీపీసీసీ ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ నాతరి స్వామి, నాయకులు దావ రమేష్, రాజలింగు, ప్రభాకర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



## ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు

◆ మండల బిఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో



**మల్హర్, ఫిబ్రవరి 17(జనంసాక్షి) :** తెలంగాణ స్వాతంత్ర యోధుడు బంగారు తెలంగాణ స్వాప్నికుడు భారత రాష్ట్ర సమితి అధ్యక్షుడు, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకలను మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆదేశాల మేరకు ఈ రోజు మలహర్ రావు మండల కేంద్రమైన తాడిచర్ల హనుమాన్ సెంటర్‌లో బిఆర్ఎస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ గోనె శ్రీనివాసరావు,బిఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు జాగరి హరీష్, తాడిచర్ల మాజీ ఎంపిటిసి రావుల కల్పన – మొగిలి, తాడిచెర్ల గ్రామ శాఖ అధ్యక్షుడు అన్నమనేని మధుసూదన్ రావు నాయకులు బూడిద మల్లేష్,దేవర్నేని రాజేశ్వర రావు, మల్క రాజేశ్వర రావు, గుమ్మడి రవి,కామ బాపు,శ్రీరాముల ప్రశాంత్,వల్ల కుమార్, మల్క కిషన్, రాజయ్య, రమేష్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు





**నస్పూర్, ఫిబ్రవరి 17, (జనంసాక్షి):** శ్రీరాంపూర్ ఏరియాలోని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం కార్యాలయ ఆవరణలో సోమవారం తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టీబీజీకేఎస్)శ్రీరాంపూర్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ పెట్టం లక్ష్మణ్ ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలను కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టీబీజీకేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి సురేందర్ రెడ్డి హాజరై మాట్లాడారు. తెలంగాణ ఉద్యమ రతసారధి,మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు మళ్ళీ ముఖ్యమంత్రి ఐతేనే రాష్ట్రం సుబిక్షంగా ఉంటుందని పేర్కొన్నారు.కారుణ్య నియామకాల ద్వారా సింగరేణి ప్రాంత యువతకు ఉద్యోగాలు కల్పించిన ఘనత కేసీఆర్ కే దక్కుతుందని తెలిపారు.అనంతరం కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో సెంట్రల్ నాయకులు ఎండి లాలా,ఏరియా నాయకులు గొర్ల సంతోష్,బుద్ది ప్రసాద్,ఫిట్ కమిటీ సభ్యులు వెంకట్ రెడ్డి, దుర్గం రవికుమార్,పాదం శ్రీనివాస్,జగదీష్, గోగర్ల గోపాల్,గోవిందుల రమేష్, జైపాల్ రెడ్డి, తిరుపతి రెడ్డి,గడ్డం సుధాకర్,దేవేందర్,మధు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు



**భీమదేవరపల్లి,ఫిబ్రవరి 17(జనంసాక్షి) :**భారాస అధినేత కేసీఆర్ జన్మదిన వేడుకలు భీమదేవరపల్లి మండలం ములకనూరులో అంబేద్కర్ కూడలి వద్ద సోమవారం ఘనంగా నిర్వహించారు. బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మండల సురేందర్ ఆధ్వర్యంలో కేకు కోశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మండల సురేందర్, హనుమకొండ జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ డా.సుధీర్ కుమార్,మాజీ జడ్పిటిసి వంగ రవీందర్,సంఘ సంపత్,స్థానిక గ్రామ శాఖ అధ్యక్షులు శనిగరపు సదానందం, మాజీ ఎంపిటిసి అప్పని పద్మ,మాడుగుల అశోక్,కందె సుధాకర్, గుడి కందుల రాజు, అప్పని బిక్షపతి, కందె చిరంజీవి, మాడుగుల రమేష్,గద్ద కుమార్ స్వామి,రచ్చ సంపత్,కొమ్ముల రవీందర్, నల్లగొండ మురళి,కనకం నరేష్, శ్రీనివాస్ చారి,తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి



**శాయంపేట ఫిబ్రవరి 17 (జనంసాక్షి):** శాయంపేట మండల కేంద్రంలో నిర్వహించిన, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకల్లో పాల్గొని ,కేక్ కట్ చేసి కేసిఆర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి . ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అమలు చేస్తానన్న సంక్షేమ పథకాలు అమలు చేయకుండా కాలయాపన చేస్తుంది అన్నారు. కేసిఆర్ పుట్టినరోజు సందర్భంగా నిర్వహిస్తున్న వృక్షార్చన కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు, అనంతరం మండలం కేంద్రంలో పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గంగుల మనోహర్ రెడ్డి, మాజీ ఎంపీపీ తిరుపతిరెడ్డి, శాయంపేట మాజీ ఉపసర్పంచ్ దైనం పెల్లి సుమన్, మండల యూత్ అధ్యక్షుడు మారేపల్లి మోహన్, మారేపల్లి నందం, సుమన్, బెరుగు గోపి, గ్రామాల నాయకులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# తహసీల్దార్‌కి వినతి పత్రం అందజేసిన మొక్క జొన్న రైతులు

◆ నష్టపరిహారం ఇవ్వాలని కోరిన ఏఎన్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి ◆ అన్ని కంపెనీల డీలర్ల బ్యాంక్ ఖాతాలు సీజ్ చేయాలి ◆ సమగ్ర విచారణ చేపట్టాలి





**నూగూర్ వెంకటాపురం, ఫిబ్రవరి 17(జనంసాక్షి):** హైటెక్ మొక్క జొన్న సీడ్ వేసి వాజేడు, వెంకటాపురం మండలాల రైతులు దారుణ ంగా నష్టపోయారని ఆదివాసీ నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం హైటెక్ మొక్క జొన్న సీడ్ వేసి పంట నష్టపోయిన రైతులు నర్సింహా మూర్తి ఆధ్వ ర్యంలో వెంకటాపురం తహసీల్దార్ లక్ష్మి రాజయ్యని కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం నర్సింహా మూర్తి మాట్లాడుతూ మారుమూల ఏజెన్సీ ప్రాంతాన్ని ఎంచుకొని అంతర్జాతీయ మొక్కజొన్న విత్తన కంపెనీలు గత కొన్ని ఏళ్లుగా మోసాలకు పాల్పడుతున్నారని తహసీల్దార్ కి తెలిపారు. తాయిలాండ్, జపాన్, అమెరికా వంటి దేశాల లో తయారు చేసిన విత్తనాలను పరీక్షించడానికి ఈ ప్రాంతాన్ని ఎంచుకొని అధిక దిగుబడులు వస్తాయని రైతులకు ఆశలు చూపెట్టి నష్టపోయేలా చేస్తున్నట్లు తెలియజేసారు. పరీక్షలో సక్సెస్ అయిన సీడ్స్ ని ఇక్కడ ఇవ్వకుండా తమ దేశాల్లో వ్యవసాయానికి వినియోగిస్తు న్నట్లు తెలిపారు.ఒప్పంద వ్యవసాయం అంటే కంపెనికి, రైతుకు మ ధ్య జరగాలి. కానీ దళారీకి కంపెనికి మధ్య ఒప్పందం జరగడం ఏమి టని ప్రశ్నించారు. టన్ను ఇంతని కంపెనీ నిర్ణయించిన ధరకు బదు లుగా తక్కువ ధరను నిర్ణయించి రైతుకు నష్టం చేయడం పైన ఆయన మండిపడ్డారు. అసలు కంపెనీలు ఎంత ధర నిర్ణయిస్తోంది అనేది రైతుకు తెలియాల్సిన అవసరం ఉందన్నారు. పంట నష్టపోతే కంపెనీ ఎంత చెల్లించ నుంది అనేది, కంపెనీలు రైతుకు ఎటువంటి సదుపా యాలు కల్పిస్తున్నాయో కూడా రైతు కు తెలవాలని డిమాండ్ చేసారు. ఆరుగాలం కష్టపడి పని చేస్తే చివరికి నష్టాన్ని చవి చూడాల్సిన దుస్థితి వచ్చిందని మొక్కజొన్న రైతులు కన్నీరు మున్నీరు అవుతున్నారని ఆవేదన చెందినారు. సంబంధిత డీలర్‌కి కాల్ చేస్తే ఫోన్ లిఫ్ట్ చేయ డం లేదని అన్నదాతలు తమ గోడు వెళ్ళబుచ్చారు. హైటెక్ మొక్క జొన్న ఆర్గనైజర్ జాడ లేదని, తమకు న్యాయం చేయాలని రైతులు తహసీల్దార్‌ని కోరినారు. గత ఐదు ఏళ్ల నుండి సింజెంట, మోన్సెంట, పోయినీర్ వంటి బహుళ జాతి కంపెనీలు ఏజెన్సీ రైతులను దగా చేస్తున్నారని పేర్కొన్నారు. కంపెనీల డీలర్ల యొక్క బ్యాంక్ ఖాతాలు, తమ కుటుంబ సభ్యుల బ్యాంక్ ఖాతాలు తక్షణమే సీజ్ చేయాలని తహసీల్దార్‌కి కోరినారు. రైతుల ఖాతాలో పడాల్సిన కోట్ల రూపాయలు తమ ఖాతాలో జమ చేసుకొని వందల కోట్ల రూపాయలు దోచుకు న్నారని తెలిపారు. డీలర్ల బ్యాంక్ ఖాతాలు ఆడిట్ చేయాలని సూచిం చారు. ఈ అవినీతి బాగోతంలో వ్యవసాయ అధికారుల హస్తం ఉంద న్నారు. నకిలీ విత్తనాలను, మందులను అరికట్టే బాధ్యత వ్యవసాయ అధికారుల పైన ఉందన్నారు. కంపెనీలు ఇచ్చే ఆఫర్లకు కక్కుర్తి పడి రైతులకు అన్యాయం చేస్తున్న అధికారుల పైన చర్యలు తీసుకోవాల న్నారు. ఎకరానికి యాభై వేల రూపాయలు కౌలు, ఎకరానికి లక్ష యాభై వేల రూపాయలు పంట నష్ట పరిహారం చెల్లించాలని ఫిర్యాదు లో కోరినారు. కంపెనీ డీలర్‌ని, కంపెనీ వారిని పిలిచి మాట్లాడాల న్నారు.ఈ కార్యక్రమంలో బర్లగూడెం, మొరుమూరు, మరికాల, రాచ పల్లి, పాత్రపురం పంచాయతీల మొక్కజొన్న బాధిత రైతులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నుండి బీఆర్ఎస్ పార్టీలో చేరికలు



**రాయపర్తి,ఫిబ్రవరి17(జనంసాక్షి):**మండల ంలోని బాలు నాయక్ తండా గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు భూక్యా జగన్, కేశ,ఆదిత్య,అమ్మి,బుజ్జి,కైక,నీలా, కవిత, వి నోద,సునీత సోమవారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి ఎర్ర బెల్లి దయాకర్ రావు ఆదేశాలు మేరకు ఎస్ ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ జిల్లా పార్టీ నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి పార్టీలో చేరిన వారి కి గులాబీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి,మాజీ జెడ్పిటిసి రంగు కుమార్,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,పార్టీ నాయకులు తాళ్లపల్లి సంతోష్,ఎలమంచి శ్రీనివాస్ రెడ్డి,మాజీ సర్పంచ్ లు జగన్,నలమాస సారయ్య,మధుకర్ రెడ్డి,దేవేందర్ రెడ్డి,కోల సంపత్ పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు



**నడికూడ, ఫిబ్రవరి 17 (జనంసాక్షి):** స్వరా ష్ట్ర సాధకుడు తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్య మంత్రి బి.ఆర్.ఎస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన వేడు కలు సోమవారం రోజున నడికూడ మండల కేంద్రంలో ఘనంగా జరిపారు. బిఆర్ఎస్ మ ండల పార్టీ అధ్యక్షులు దురిశేట్టి చంద్ర మౌళి(చందు) ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, మండల ప్రజలకు, అంగన్వాడీ పిల్లలకి పండ్లు పం పిణీ చేశారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు దురిశేట్టి చంద్రమౌళి (చందు) మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావాన్ని సాధించిన గొప్ప నాయకుడు, ప్రజా హక్కుల కోసం అవిరామంగా పోరాడిన ఉద్యమ నేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) అని, ప్రజా సంక్షేమాన్ని తన రాజకీయ జీవిత లక్ష్యంగా మార్చుకున్న ఆయన, అభివృద్ధి దిశగా తెలంగాణను నడిపించి, స్వయం సమృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లారన్నారు.రైతు బంధు, దళిత బంధు, కాళేశ్వరం ప్రాజెక్ట్, పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి వంటి విప్లవాత్మక పథకాలతో ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచారు అని నిత్యం రాష్ట్ర అభివృద్ధి కోసం కృషి చేస్తూ, తెలంగాణ గౌరవాన్ని దేశం అంతటా నిలబెట్టిన మహానేత కెసిఆర్ అని తెలిపారు.ఈ కార్యక్ర మంలో బిఆర్ఎస్ మండల నాయకులు నందికొండ జయపాల్ రెడ్డి, మాజీ ప్రజాప్రతినిధులు. వివిధ గ్రామాల అధ్యక్షకార్యదర్శులు, యూత్ నాయకులు,బిఆర్ఎస్ నాయకులు , కార్యకర్తలు, బిఆర్ఎస్ అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు వాటర్ బాటిల్స్ ప్లేట్స్ పంపిణి



**చెన్నారావుపేట,(జనంసాక్షి):** చెన్నారావుపేట మండల కేం ద్రంలోని జిల్లా పరిషత్, ప్రాథ మిక పాఠశాల విద్యార్థులకు ధాత గాధగోని రాజు అతని తండ్రి గాదగోని సదయ్య స్మా రకార్థం 120 వాటర్ బాటి ల్స్, ప్లేట్స్ ను పంపిణీ చేశారు. దాత గాదగోని రాజు మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానంలో ఉండాలని తెలిపారు. అలాగే ప్రాథమిక పాఠ శాల ఆఫీస్ సబా ర్డినేట్ భూక్య క్రాంతి కుమార్ అతని తండ్రి భూక్యా హరిపతి జ్ఞాపకార్థం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు వాటర్ బాటిల్స్‌ను పంపిణీ చేశారు. క్రాంతి కుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు అన్ని విధాలుగా సహాయపడుతానని తెలుపుతూ విద్యార్థులు ప్రతి రోజు పాఠశాలకు హాజరు కావాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో చెన్నారావుపేట కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఎం. పాపమ్మ, ఉపాధ్యాయులు కిషోర్, రవి, శ్రీనివాస్ రెడ్డి, అనుపమ, రజిని, ఉమాదేవి, కౌసిర్, శ్రీలత, ఆఫీస్ సిబ్బంది రాజశేఖర్, సునిల్, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు సూరయ్య, అనిల్, వీరభద్రయ్య, అనిల్ చౌదరి, సీఆర్పీలు సంపత్, స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రాల్లో మెనూ పాటించాలి

◆ ఎంపీఓ రత్నాకర్ రావు



**ఖానాపూర్ ఫిబ్రవరి 17 (జనంసాక్షి) :**మండలంలోని అం గన్వాడీ కేంద్రాలలో మెనూ తప్పనిసరిగా పాటించాలని ఎంపీఓ రత్నాకర్ రావు అన్నారు. సోమవారం మండలం లోని సింగపూర్ అంగన్వాడీ కేంద్రాన్ని ఆయన ఆకస్మికం గా సందర్శించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రం నిర్వ హణ రికార్డులను ఆయన పరిశీలించారు. అనంత రం నర్స రీని సందర్శించి నర్సరీ నిర్వహణ తీరుపై అడిగి తెలుసు కున్నారు.

# ఘనంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు



**రాయపర్తి,ఫిబ్రవరి 17(జనంసాక్షి):** మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీ అధినేత,రాష్ట్ర తొలి ముఖ్య మంత్రి కేసీఆర్ జన్మదినోత్సవ వేడుకలను ఆ పార్టీ శ్రేణులు ఆదివారం ఘనంగా నిర్వహిం చారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి,పార్టీ కార్యాలయం నుండి బస్టాండ్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించి టపాసులు సంబరాలు నిర్వహించి,జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా పార్టీ నాయకులు,ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి,మాజీ ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి,మాజీ జెడ్పిటిసి రంగు కుమార్,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,మాజీ సర్పంచ్ గారె నర్సయ్య పార్టీ నాయకులు బందెల బాల రాజు,ముద్రబోయిన సుధాకర్,చందు రామ్,గురునాథం,ఎల్ల స్వామి,సింహాద్రి,ప్రసాద్, రవీంద ర్ రెడ్డి,జగన్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళల భద్రతకు భరోసా కేంద్రాలు

◆ రామగుండం పోలీస్ కమీషనర్ శ్రీనివాస్






**నస్పూర్, ఫిబ్రవరి 17, (జనంసాక్షి):** మహి ళల భద్రతకు "భరోసా" కేంద్రాలు అండగా ఉంటాయని రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ పేర్కొన్నారు.సోమవారం నస్పూర్ పట్టణంలోని "భరోసా" కేంద్రాన్ని ఆకస్మికం గా తనిఖీ చేసి పలు గదులను,రికార్డులను పరిశీలించారు.ఈ సందర్భంగా పోలీస్ కమీ షనర్ మాట్లాడారు.లైంగిక దాడులకు గురైన మహిళలకు సత్వర న్యాయం చేయాలనే లక్ష్య ంతో భరోసా కేంద్రం పనిచేస్తుందని తెలిపా రు.బాధిత మహిళలకు ఆశ్రయం కల్పించడ ంతో పాటు పలు సలహాలు,సూచనలు అంది ంచాలని సిబ్బందిని ఆదేశించారు.భరోసా సెంటర్లు బాధితులకు అన్ని విధాలుగా సహాయ,సహకారాలు అందిస్తూ, నైపుణ్యాల ను నేర్పించి,వారు సమాజంలో ఉన్నతంగా జీవించే విధంగా దోహదపడాలని సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల డిసిపి ఎ.భాస్కర్,అడిషనల్ డిసిపి అడ్మిన్ సి రాజు,మంచిర్యాల ఏసిపి ఆర్.ప్రకాష్, మహిళా పోలీస్ స్టేషన్ ఎస్సై నరేష్ కుమార్, మంచిర్యాల రూరల్ సీఐ అశోక్ కుమార్, మంచిర్యాల షీ టీమ్ ఇంచార్జ్ ఎస్ఐ హైమ, నస్పూర్ ఎస్సై సుగుణాకర్,శ్రీరాంపూర్ ఎస్సై సంతోష్,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కేసీఆర్ జన్మదిన శుభాకాంక్షలు



**నిర్మల్ బ్యూరో,(జనంసాక్షి) :**నిర్మ ల్ జిల్లా కేంద్రంలోని బిఆరెస్ భవ న్‌లో ఆపార్టీ శ్రేణులు మాజీ ము ఖ్యమంత్రి కేసీఆర్ 71 జన్మదినా న్ని పురస్కరించుకుని కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు మారుగొండ రా ము ఆధ్వర్యంలో మొక్కలు నా టారు. అనంతరం స్థానిక ఏరియా ఆసుపత్రిలో రోగులకు పాలు,బ్రేడ్,పండ్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు తిరిగి కేసీఆర్ పాలనను కోరుకుంటు న్నారని,కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చడం లేదని,మహిళలకు ఉచిత బస్సు తప్పా హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు గాలికి వొదిలేశారని,ముఖ్యమంత్రి తన సీటును కాపాడుకోవడం కొరకు ఢిల్లీ ప్రదక్షిణలు చేస్తూ కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. కేసీఆర్ ముఖ్యమంత్రి కావడానికి కార్యకర్తలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమ ంలో బిఆరెస్ నాయకులు నేల అనిల్,గంగ్రత్ రమేష్, రిజ్వాన్ ఖాన్, నయీం, అక్రమ్,జుబేర్, మసూద్, తదితరులు పాల్గొన్నారు.

# హరిత ప్రేమికుడు కేసీఆర్‌కి వృక్షార్చనతో జన్మదిన శుభాకాంక్షలు



**గోవిందరావుపేట,(జనంసాక్షి) :**తెలంగాణ తొలి ముఖ్యమంత్రి , తెలంగాణ జాతిపిత, అభివృద్ధి ప్రధాత, కెసిఆర్ జన్మదినం సోమవారం మండలంలోని చల్వాయి గ్రామంలో పచ్చని పొలాల మధ్య బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు లకావత్ నరసింహ నాయక్ ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథి మాజీ జెడ్పిటిసి తుమ్మల హరిబాబు ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. పసర గ్రామంలో బి.ఆర్.ఎస్ కార్యకర్తలు రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులులకావత్ నరసింహ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కెసిఆర్ పాత్ర చిరస్మరణీయమని, తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే మొదటి స్థానంలో నిలిపారని తెలిపారు. అభివృద్ధి అంటేనే కెసిఆర్ ని, తెలంగాణ రాష్ట్ర ప్రజలకు అద్భుతమైన పాలన మన కేసీఆర్ అందించారని కొనియాడారు. కార్యకర్తలకు ఏ ఆపద వచ్చిన పార్టీ అండగా ఉంటుందన్నారు.కెసిఆర్ చేసిన అభివృద్ధి మరువలేనిదని, జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ వారే తెలంగాణకి శ్రీరామ రక్ష అని పేర్కొన్నారు.మాజీ జెడ్పిటిసి తుమ్మల హరిబాబు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధకులు కేసీఆర్ మానస పుత్రిక అయిన హరితహారంతో నూతనంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రాన్ని ఆకుపచ్చ తెలంగాణగా మార్చడం జరిగిందని, పదేండ్ల కాలంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందిందని.కానీ పదేండ్లలో జరిగిన అభివృద్ధి గడిచిన సంవత్సర కాలంలో చాలా నష్టానికి గురవుతుందని తెలంగాణ రాష్ట్రానికి మళ్ళీ కెసిఆర్ ముఖ్యమంత్రి ఐతేనే తెలంగాణ బాగుపడుతుందని కెసిఆర్ తెలంగాణకు శ్రీరామ రక్ష అని వారు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని మన స్ఫూర్తిగా భగవంతుని కోరుకుంటున్నట్లు తెలిపారు. పిన్నింటి మధుసూదన్ రెడ్డి సోషల్ మీడియా కోఆర్డినేటర్,మండల బి ఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# అయ్యో పాపం అభం శుభం తెలియని అభాగ్య బాలుడు

- తల్లి మరణం మేకల కాపరిగా జీవితం
- తండ్రి మద్యానికి వ్యసనం



**శాయంపేట ఫిబ్రవరి 17 (జనంసాక్షి):** శాయంపేట మండలంలో ఒక బాలుడు మేకలు కాస్తు ఎండకు నల్లబడి నీరసంగా కనబడగా,ఈ మేకలు ఎవరివి నీవేనా? చదువుకునే వయసులో నువ్వు ఎందుకు కాస్తున్నావని అడగగా, సారు మేకలు మా సార్ వి, నేను కాస్తున్నాను అని సమాధానం చెప్పాడు. నువ్వు స్కూల్‌కి వెళ్ళవా అని అడగగా, మా అమ్మ ఉన్నప్పుడు వెళ్లే వాడిని మా అమ్మ చనిపోయాక వెళ్ళటం లేదు. మా నాన్న మందు తాగుతాడు నన్ను పట్టించుకోడు. నేను హాస్టల్లో ఉండేవాడిని నాకు హాస్టల్ అంటే ఇష్టం లేదు .అందుకే హాస్టల్ నుండి బయటికి వచ్చాను. ఏదో ఒక పని చేస్తూ బతుకుతున్నాను. మీకు చుట్టాలు లేరా అని అడగగా, అమ్మ చనిపోయాక నన్ను ఎవరు పట్టించుకోలేదు సార్. శాయంపేటకు ఎలా వచ్చావని అడగగా, మాది కాజీపేటకు దగ్గర్లోని గ్రామం , ఏడవ తరగతి పూర్తయింది, ప్రస్తుతం పదవ తరగతి చదవాలి కానీ, చదవడం లేదు. అక్కడ కూడా మేకలు కాసే వాడిని అక్కడి నుండి ఒక సారు తీసుకొచ్చారు. నన్ను చదువుకోమని అడిగాడు కానీ నాకు ఇష్టం లేదు, అందుకే చదువుకోవడం లేదు సార్ అని సమాధానం చెప్పాడు. మేము చదివిస్తాం నువ్వు చదువుకుంటావా అని అడగగా, చదువు కుంటానుగాని హాస్టల్లో ఉండను సార్ అని సమాధానం చెప్పాడు . హాస్టల్లో ఉండకుండా వేరే స్కూల్లో జాయిన్ చేస్తాము అని చెప్పగా, పనిచేస్తూ చదువుకుంటా సార్ అని సమాధానం చెప్పా డు.నీకు ఏ అవసరం వచ్చినా మాకు ఫోన్ చేయమని ఓ విలేకరి తన కార్డు ఇవ్వగా ఇంగ్లీషును చాలా స్పష్టంగా చదువుతున్నాడు. అది చూసి,తన వేసుకున్న బట్టలు చూసి కొత్త బట్టలు కొనుక్కోమని ఆర్థికంగా కొంత సహాయం చేసి ,ఇలాంటి పరిస్థితి ఎవరికి కూడా రాకూడదని బాధపడుతూ వేను తిరగడం జరిగింది..

# మిర్చికి క్వింటాలుకు 2500 మద్దతు ధర ఇవ్వాలి

- బండారి రవికుమార్ సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు



**గోవిందరావుపేట,(జనంసాక్షి):** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మిర్చి పంటనునాపేడ్, మార్క్ ఫైడ్ ద్వారా కొనుగోలు చేయాలి క్వింటా మిర్చికి 25,000 మద్దతూ ధర ఇవ్వాలనీ సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బండారి రవికుమార్ అన్నారు. సోమవారం మండలంలోని పసర సిపిఎం పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన పార్టీ జిల్లా కమిటీ సమావేశంలో రవికుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.మిర్చి పంటకు క్వింటాకు 25వేల రూపాయలు మద్దతు ధర నిర్ణయించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నాపేడ్, మార్క్ ఫైడ్ సంస్థల ద్వారా మిర్చి పంటను కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.మిర్చి సాగు జిల్లాలో 25 వేల ఎకరాలలో రైతులు సాగు చేస్తున్నారని, తామర పురుగు, తెగుళ్లు, వాతావరణంలో వస్తున్నామార్పులు, నకిలీ విత్తనాలు, పురుగు, ఎరువు మందులు నకిలీలతో రైతుల పంటకు తీవ్ర నష్టం చేస్తుంటే, మరోవైపు పంటకు సరైన గిట్టుబాటు ధర లేక మిర్చి రైతులు ఆర్థికంగా కృంగిపోతున్నారని అన్నారు. ఈ నెలలో మిర్చి ధర 12 నుండి 13వేల రూపాయలు పలుకుతూండటంతో రైతులు ఆందోళన చెందు తున్నారని,ఒక్కొక్క ఎకరానికి రెండు నుంచి మూడు లక్షల రూపాయలు పెట్టుబడులు అవుతున్నాయని, ఈ రేటుకు అమ్మితే పెట్టుబడులు కూడా రావని రైతు లు ఆందోళనకు గురి అవుతున్నారని, ఇప్పటి వరకు మార్కెట్ రెట్లపై ప్రభుత్వం స్పందించక పోవటంతో దిక్కుతోచని పరిస్థితి ఉందని,వారు మాట్లాడుతూ ఆవేదన వ్యక్తం చేశారు.భారీ పెట్టుబడులతో వ్యవసాయం చేసిన మిర్చి రైతులకు అప్పుల భారం పెరుగుతుందని, పూర్తిస్థాయిలో రైతులకు భరోసా కింద రుణమాఫీలు చేసి కొత్త రుణాలు ఇవ్వాలని వారు అన్నారు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జోక్యం చేసుకొని ఇతర దేశాల ఎక్కుస్పోర్ట్ చేసేవిదంగా కృషి చేసి, తగిన గిట్టుబాటు ధర కల్పించే దుకు పునుకోవాలని,ప్రభుత్వం చర్య తీసుకొని రైతులను ఆదు కోకపోతే ఆత్మహత్య లే శరణ్యం అని, రైతులను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే అని వారు అన్నారు,ఇకనైనా ప్రభుత్వం స్పందించాలని వారు డిమాండ్ చేశారు, ఈ సమావేశం తుమ్మల వెంకటరెడ్డి అధ్యక్ష వహించగా,పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు సూడి కృష్ణారెడ్డి జిల్లా కార్యదర్శి బీరెడ్డి సాంబ శివ నాయకులు రత్నం రాజేందర్, కొప్పుల రఘుపతిరావు, పొదిల చిట్టిబాబు, గ్యానం వాసు, ఎండీ దావుద్, మల్లారెడ్డి, గొంది రాజేష్, అగిరెడ్డి, దుగ్గి చిరంజీవి, జేరిజ్జరీ దామోదర్, బచ్చల సౌమ్య, జాగాటి చిన్న, గుగ్గిళ్ల దేవయ్య, కట్ల నరసింహ చారి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ధ్వజస్తంభ పునః ప్రతిష్ట కార్యక్రమం



**గోవిందరావుపేట,(జనంసాక్షి) :**మండల కేంద్రంలోని శ్రీ కోదండ రామాలయంలో సోమవారం ఘనంగా ధ్వజస్తంభ పున ప్రతిష్ట కార్యక్రమం ఘనంగా జరిగింది. ఆలయంలో ఉదయం 6 గంటలకు, భద్రాచలం రామాలయ ప్రధానార్చకులు, గోపి ఆధ్వర్యంలో పూజా కార్యక్రమం అనంతరం, ఉదయం8,19,ని లకు, భక్తుల రామ స్మరణ నామంతో, ధ్వజస్తంభ పున ప్రతిష్ట కార్యక్రమం జరిగింది, అనంతరం సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణం జరిగింది, అనంతరం మహా అన్నదాన కార్యక్రమం జరిగింది, వేలాది మంది భక్తులు, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు, ఆలయ నిర్మాణ కమిటీ అధ్యక్షుడు, మాచినేని బాబురావు, ఆలయ కమిటీ అధ్యక్షుడు కొమ్మరాజు సత్యనారాయణ , మరియు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో, ఇంత మంచి కార్యక్రమం చేపట్టిన వారికి గ్రామ ప్రజలు అభినందనలు తెలిపారు, మూడు రోజులపాటు జరిగిన యాగ కార్యక్రమాల్లో, ధ్వజస్తంభదాత, తాతినేని పిచ్చేశ్వరరావు, సునంద దంపతులు, మాచినేని సాంబశివరావు, సరోజన, సూది రెడ్డి లక్ష్మారెడ్డి, స్వప్న దంపతులు, హెూమ కార్యక్రమాల్లో పాల్గొన్నారు, ధ్వజస్తంభ కార్యక్రమానికి, సహాయ సహకారాలు అందించిన దాతలకు, ఆలయ కమిటీ వారు అభినందనలు తెలిపారు.

# అరుణ కుటుంబానికి అండగా ఉంటామని అశోక్ హామీ



**గోవిందరావుపేట,(జనంసాక్షి) :**మండలంలోని చల్వాయి గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన బందేల అరుణ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉండి ఆదుకుంటుందని కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షుడు పెడాకుల అశోక్ హామీ ఇచ్చారు. సోమవారం చల్వాయి గ్రామంలో అరుణ కుటుంబాన్ని పరామర్శించి కుటుంబ సభ్యులకు ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని పైడాకుల అశోక్ అందించారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఎక్కడ ఎలాంటి చిన్న ఆపద వచ్చిన ఆదుకునేందుకు అశోక్ ఉన్నాడన్న విషయాన్ని మర్చిపోవద్దని అన్నారు. ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటానని కార్యకర్తల కష్టార్జిత మే నేడు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ అధికారమని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్మిక శాఖ అధ్యక్షులు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి జెట్టి సోమయ్య, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రసపుత్ సీతారాం నాయక్, మండల ప్రధాన కార్యదర్శి తేళ్ల హరిప్రసాద్, సహకార సంఘం అధ్యక్షులు పన్నాల ఎల్లారెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చింత క్రాంతి, మాజీ ఎంపీటీసీలు గుండెబోయిన నాగలక్ష్మి - అనిల్ యాదవ్, చాపల ఉమాదేవి - నరేందర్ రెడ్డి, పొన్నం సాయి, చిక్కుల వెంకటేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# వైభవంగా ధ్వజస్థంభ విగ్రహ ప్రతిష్ట



**నడికూడ, ఫిబ్రవరి 17 (జనంసాక్షి):** హనుమకొండ జిల్లా నడికుడ మండలంలోని కౌకొండ గ్రామంలో శ్రీ శివ పంచాయతన ధ్వజస్తంభ హనుమాన్ నవగ్రహ విగ్రహ ప్రతిష్టాపన వేడుకలు వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి సోమవారం రోజున ముఖ్య అతిథిగా వరంగల్ కూడా చైర్మన్ ఇనగాల వెంకట్ రామ్ రెడ్డి సోమవారం రోజున ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో భాగంగా దేవాలయాన్ని సందర్శించి, ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు చైర్మన్ ను శాలువతో సన్మానించి తీర్థప్రసాదాలు అందజేశారు.

# ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు



**పరకాల, (జనంసాక్షి):** హనుమకొండ జిల్లా పరకాల నియోజకవర్గం ఆత్మకూరు మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి కేసీఆర్‌కు నియోజకవర్గ ప్రజల పక్షాన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు.భగవంతుని ఆశీస్సులతో నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వారు వర్ధిల్లాలని ఆకాంక్షించారు.మళ్ళీ ముఖ్యమంత్రిగా కేసీఆర్ రావాలని ప్రజలు కోరుకుంటున్నారని,కాంగ్రెస్ బోగస్ హామీలు నమ్మి మోసపోయామని ప్రజలు తెలుసుకున్నారన్నారు.రాబోయే స్థానిక సంస్థ ఎన్నికలు ఎప్పుడు వచ్చిన బిఆర్ఎస్ సత్తా చాటుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ నాయకుల దురుసు ప్రవర్తనతోనే పోలీసులు కేసు పెట్టారు




**రాయపర్తి,ఫిబ్రవరి 17(జనంసాక్షి):** ఇటీవల మైలారంలో జరిగిన బోనాల పండగలో బీఆర్ఎస్ నాయకుల దురుసు ప్రవర్తనతోనే పోలీసులు కేసులు పెట్టారని దీనిపై ఎమ్మెల్యే యశస్విని రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డిపై బీఆర్ఎస్ నాయకులు ఆరోపణలు చెయ్యడం సరికాదని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జాటోతు హమ్యా నాయక్,మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి, వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి, ఎస్సి సెల్ అధ్యక్షులు చిర్ర మల్లయ్య అన్నారు.మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు.బోనాల సందర్భంగా విధి నిర్వాహణలో ఉన్న పోలీసులపైకి వెళ్ళితే వారు కేసు పెట్టారే తప్పా మేము ఎక్కడ ఫిర్యాదు చెయ్యలేదన్నారు.ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ప్రమేయం లేకున్నా ఆమెపై ఆరోపణలు చెయ్యడం విచారకరం అన్నారు. బీఆర్ఎస్ పార్టీ నాయకుల మాటలు ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. అనేక సేవ కార్యక్రమాలు చేసి నియోజకవర్గ వ్యాప్తంగా చేయాలని రాజకీయాల్లోకి వచ్చారన్నారు.వారి సేవలను గతంలోనే మీ నాయకుడు దయాకర్ రావు కొనియాడారన్నారు.అలాంటిది మండల నాయకులు వారిపై విమర్శలు చేయడం సరికాదన్నారు.మాటలు వెనక్కి తీసుకొని ఎమ్మెల్యే యశస్వి రెడ్డికి బహిరంగ క్షమాపణ చెప్పాలన్నారు. ఇలాంటి తప్పుడు ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదన్నారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు భూక్య సమ్మయ్య,మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు శ్రీనివాస్,నాయకులు ఉల్లేంగుల యాదగిరి,మునావత్ రవి నాయక్,ఐరెడ్డి ఎల్లారెడ్డి,మచ్చ రమేష్,లేతాకుల రత్నాకర్ రెడ్డి, చెవ్వు కాశీనాథం,చిర్ర శ్రీధర్,దేదావత్ రామా నాయక్,బానిషా నాయక్,మూనావత్ మోహన్,దుర్సెట్టి రాజు,సక్రు నాయక్,గుగులోతు వెంకన్న,చిర రాములు,బచ్చలి యాకయ్య,పీరని ప్రవీణ్,తదితరులు

# రంగరాయిగూడెం గ్రామసస్తులకు న్యాయం జరగాలి

- **జనసేనపార్టీ ఇంచార్జ్ గాదె పృథ్వి**



**స్టేషన్ ఘన్పూర్, ఫిబ్రవరి 17 , (జనంసాక్షి) :** మండలంలోని రంగరాయిగూడెం గ్రామంలో ఎస్సీ కాలనీ సమీపంలో రూల్స్ విరుద్దంగా అక్రమంగా నిర్మి స్తున్న లేయర్ కోళ్లఫామ్ నిర్మాణం నిలిపివేయాలని, అనుమతులు రద్దు చేయాలని జనసేనపార్టీ నియోజక వర్గ ఇంచార్జ్ గాదె పృథ్వి డిమాండ్ చేశారు.రంగరాయి గూడెం గ్రామస్తులతో కలిసి జిల్లా అదనపు కలెక్టర్ పింకీష్ కుమార్,రోహిత్ సింగ్ ఠాకూర్ లను కలిసి వినతి పత్రం అందజేశారు.అనంతరం గాదె పృథ్వి మాట్లాడుతూ దళితవాడ సమీపంలో జనావాసాలకు 300 మీటర్ల దూరంలోనే రూల్స్ విరుద్ధంంగా కోళ్ల ఫామ్ నిర్మించడం చట్ట విరుద్ధమన్నారు. పక్కనే ఉన్న చెరువు కుంట తూము పూడిచి,కట్టను బలహీనపరిచి కోళ్ల ఫామ్ నిర్మాణం చేస్తున్న వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు.గ్రామస్తులతో కలిసి నిర్మాణస్థలాన్ని పరిశీలించి సమస్య తీవ్రత తెలుసుకున్నట్లు తెలిపారు. గ్రామస్తులు పలుమార్లు మండల అధికారులకు ఫిర్యా దు చేసిన పట్టించుకోలేదని న్యాయం కోరుతూ గ్రామ యువత జనసేనపార్టీని ఆశ్రయించారని తెలిపారు. వెంటనే జిల్లా అదనపు కలెక్టర్ దృష్టికి సమస్యను తీసుకెళ్లినట్లు తెలిపారు. ఉన్నతాధికారులు వెంటనే స్పందించి సంబంధిత అధికారులకు క్షేత్రస్థాయిలో విచారణ జరిపి మూడు రోజుల్లో నివేదిక ఇవ్వాలని ఆదేశించిన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎస్ బిఎమ్ రాష్ట్ర అధ్యక్షుడు గాదెపాక అనిల్ కుమార్, సామాజికవేత్త గజ్జి దయాకర్, గ్రామస్తులు రాడపాక రంజిత్ కుమార్, కళ్యాణ్, జిల్లాపెల్లి శ్రీను, ప్రభాకర్, తాటికాయల రంగయ్య, మంద రాజశేఖర్, సోమ మల్లయ్య, గొట్టే భాస్కర్, ప్రశాంత్,అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఒంటిమామిడి గ్రామంలో ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు


- **మండల అధ్యక్షులు గంప రాంబాబు**




**నూగూర్ వెంకటాపురం, ఫిబ్రవరి 17(జనంసాక్షి):** ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనులకు పోటు పట్టాలు అందించి ఆదివాసీలను ఆదుకున్న దేవుడు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అని వెంకటాపురం బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గంప రాంబాబు అన్నారు, బీఆర్ఎస్ అధినేత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు వెంకటాపురం మండలం ఒంటిమామిడి గిరిజన గ్రామంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు గంప రాంబాబు ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ కన్వీనర్ గొడవర్తి నరసింహమూర్తి ,గంప రాంబాబు చిడెం రవి కుమార్,మాట్లాడుతూ తెలంగాణ సాధించిన, తెలంగాణ రూపురేఖలను మార్చేసిన ఘనత కెసిఆర్ కె దక్కుతుందన్నారు.తెలంగాణమార్గదర్శి జాతిపిత కెసిఆర్ అని ఆయనను అభివర్ణించారు. కపోడు భూములు అందించిన కేసీఆర్ జన్మదిన వేడుకలను ఒంటి మామిడి ఆదివాసీలు కేసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కేసీఆర్ హయాంలో అత్యధికంగా బర్లగూడెం పంచాయతీ పరిధిలో పోడు భూములకు పట్టాలు వచ్చినందుకు గుర్తు చేసుకుంటూ గిరిజన మహిళలు పాలాభిషేకం చేశారు . జననేతకు అభిమానంతో వినూత్న రీతుల్లో శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమం లో నాయకులు వేల్పూరి లక్ష్మి నారాయణ,మద్దుకూరి నెహ్రు,జాగర శాంతమూర్తి యాదవ్, సతీష్, గడ్డం వివేక్, ఉదయ్ కిరణ్ ,నాని,రవి, మహిళనాయకులు పూజారి అది లక్ష్మి,పెనుమచ్చ మాధురి,జానకమ్మ ,తదితర నాయకులు కార్యకర్తలు, పాల్గొన్నారు.

# పెద్దగట్టు జాతరకు కదిలిన యాదవులు

**పెద్దవంగం,(జనంసాక్షి) :**ఆసియా ఖండంలోనే రెండవ అతిపెద్ద జాతర పెద్దగట్టు లింగమంతుల స్వామి జాతర, ఈ జాతరకు సుమారు 200 ఏళ్ల చరిత్ర ఉంది. సూర్యాపేట జిల్లా దూరాజ్ పల్లిలో లింగామంతుల స్వామి వెలచి భక్తుల కొర్కెలు తీరుస్తున్నాడు. జాతంకు ఒక్క రోజు ముందే ఎడ్ల బండ్లు, ఆటోలు, ట్రాక్టర్లలో భక్తులు ఇక్కడికి చేరుకుంటారు. ఎరుపు రంగు చొక్కాలు ధరించి లాగులు, టోపీ కుల్లాలు,చేతిలో అవుసరయి ధరించి ఢిల్లం కళ్లెం అనే డోలు చప్పుడు నడుమ ఓ లింగా. ఓ లింగా హెూరేతించారు. మహిళలు పసుపు, కుంకుమ, పూలదండలు, అగరు వాత్తులతో అలంకరించిన గంపను నెత్తిన ఎత్తుకొని నృత్యాలు చేశారు. గొర్రె పొట్టేలుకు పూలదండా, పసుపు కుంకుమ బొట్లు పెట్టి జడతా పట్టిస్తారు. లింగామంతుల స్వామి శాకారి కావడంతో సకాహారం సమర్పిస్తారు. సౌడమ్మా, చాముండీశ్వరి, గంఘాభవాని, యలమంచమ్మ, మాణిక్యాలమ్మా దేవతలు మాంసాహారులు కావడంతో జంతు బలి చేసి నైవేద్యంగా సమర్పిస్తారు. రాష్ట్ర నాలుమూలాల నించి కాకుండా ఇతర రాష్ట్రల నుంచి కూడా భక్తులు వస్తారు. మండలంలోని ఆయా గ్రామాలాలో నుంచి సోమవారం యాదవులు పెద్దగాట్టుకు బయలు దేరారు. పోచారం గ్రామంలో కూకట్ల యాకన్న, కూకట్ల ఎల్లయ్య, కూకట్ల వీరమళ్ళు, కూకట్ల శ్రీశైలం కుటుంబ సభ్యులతో కలిసి పూల దండలతో అలంకరించిన గంపను నెత్తిన పెట్టుకొని గొర్రె పొట్టేలును చేతపట్టుకొని శివగానాలు, దప్పు చెప్పుళ్ళతో గ్రామంలో వీదులు తిరుగుతూ భక్తి శ్రద్ధలతో పెద్దగాట్టుకు బయలు దేరారు. ఈ కార్యక్రమంలో యాకారాజు, వీరన్న, యాదగిరి, వెంకన్న, సంజయ్, అరున్ తేజ్, రవి, బాలకృష్ణ, రామచంద్రు, సతీష్, వెంకటయ్య, లింగస్వామీ మొదలగువారు పాల్గొన్నారు.



# ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు



**వరంగల్ ప్రతినిధి,(జనంసాక్షి) :**భారత రాష్ట్ర సమితి అధినేత తెలంగాణ, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు 71 వ జన్మదినోత్సవాన్ని దుగ్గొండిలో ఘనంగా నిర్వహించారు. సోమవారం వరంగల్ జిల్లా దుగ్గొండి బస్టాండ్ కేంద్రంలో నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు మండల పార్టీ సుకినే రాజేశ్వరరావు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, పండ్ల పంపిణీ చేస్తూ టపాకాయలతో సంబరాలు చేసి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్.మాజీ ఎంపీపీ కాట్ల కోమల భద్రయ్య. నియెజకవర్గయూత్ కన్వీనర్ శాన బోయిన రాజ్ కుమార్. మండల ఉపాధ్యక్షులు కామిశెట్టి ప్రశాంత్, పార్టీ ప్రధాన కార్యదర్శి మెరుగు రాంబాబు, మాజీ వైస్ ఎంపీపీ పల్నాటి జయపాల్ రెడ్డి సొసైటీ చైర్మన్ ఉరటి మహిపాల్ రెడ్డి, కార్యదర్శి గుండెకారి రవీందర్ రేవూరి సురేందర్ రెడ్డి,గ్రామాల ఇన్చార్జులు గ్రామపార్టీ అధ్యక్షులు కార్యదర్శులు యూత్ నాయకులుపాల్గొన్నారు.

# పాలకుర్తిలో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

- **పేదలకు దుప్పట్ల పంపిణీ చేసిన ఎర్రబెల్లి**



**పాలకుర్తి, ఫిబ్రవరి 17(జనంసాక్షి) :** తెలంగాణ గాంధీ, స్వరాష్ట్ర సాధకుడు, మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ 71వ జన్మదిన వేడుకలు సోమవారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కేక్కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు హాజరై మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పాటు కోసం ప్రాణాలను సైతం లెక్క చేయక చావు నోటిలో తలపెట్టి ఉద్యమం నడిపిన గొప్ప తెలంగాణ వాది కెసిఆర్ అని కొనియాడారు, రాష్ట్రం ఏర్పడగానే తొలి ముఖ్యమంత్రిగా అధికారి చేపట్టి దేశంలోనే రాష్ట్రాన్ని అభివృద్ధిలో ముందంజలో ఉంచారని గుర్తు చేశారు. కేసీఆర్ పాలనలోనే ప్రజలు సుభిక్షంగా ఉన్నారని అన్నారు. అనంతరం పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్. మాచెర్ల ఎల్లయ్య, కారు పోతుల వేణు, పాము శ్రీనివాస్, సంధ్యారాణి, ఎడవెల్లి కృష్ణ, మహేందర్ నాయక్, సురేష్ నాయక్, దేవేందర్, కటారి పాపారావు, నాగరాజు నాయక్, వెంకట్ నాయక్, ఎండి రాజ మహమ్మద్, ఎడవెల్లి రాజా రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా నిల్వ చేసిన 100 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత



**చెన్నారావుపేట, ఫిబ్రవరి 17 (జనంసాక్షి):** అక్రమంగా నిల్వచేసిన 100 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పట్టుకున్నట్లు టాస్క్ ఫోర్స్ ఏసిపి మధుసూదన్ తెలిపారు. మండలంలోని పాత ముగ్ధంపురం గ్రామంలో టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడి చేశారు. చెన్నారావుపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని పాత ముగ్దుంపురం గ్రామంలో 100 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని అక్రమంగా నిల్వ చేశారన్న సమాచారం మేరకు దాడులు నిర్వహించినట్లు తెలిపారు. ఇదే గ్రామానికి చెందిన ననుమాస పవన్ కుమార్ 100 క్వింటాల్ల రేషన్ బియ్యంను నిల్వ ఉంచగా పట్టుకున్నట్లు తెలిపారు. పట్టుకున్న రేషన్ బియ్యాన్ని చెన్నారావుపేట పోలీస్ స్టేషన్లో అప్పగించినట్లు వివరించారు. అక్రమంగా నిల్వ చేసిన రేషన్ బియ్యం విలువ రూ. 2లక్షల 50వేలు ఉన్నట్లు అంచనా వేశారు. ఈ కార్యక్రమంలో టాస్క్ ఫోర్స్ సిఐ బాబులాల్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సీఎం కెసిఆర్ జన్మదిన వేడుకలు



**పెద్దవంగర, ఫిబ్రవరి 17(జనంసాక్షి) :** తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదినం సందర్భంగా సోమవారం మండల కేంద్రంలోని బిఆర్ఎస్ మండల పార్టీ కార్యాలయంలో. భారత రాష్ట్ర సమితి అధినేత, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు, జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని బిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఉద్యమ నాయకుని జన్మదిన వేడుకల్లో పాల్గొని ఈ సందర్భంగా మొక్కలు నాటి, కేక్ కట్ చేసి స్వీట్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమం రేడ్డబోయిన గంగాధర్.వీరన్న అంగోతు.సీత్య నాయక్ మాజీ సర్పంచ్లు నునవాత్.లక్ష్మి బాలు నాయక్ మాజీ అధ్యక్షుడు రాచకొండ.వెంకన్న మండల సోషల్ మీడియా అధ్యక్షుడు ఎర్రసని.రామ్మూర్తి మండల యూత్ ఉపాధ్యక్షుడు కుకట్ల.యకన్న గ్రామ సోషల్ మీడియా అధ్యక్షుడు గిరిగని. రవి మద్దెల.నరేష్ మాజీ వార్డు సభ్యులు పొడిశెట్టి.సమ్మయ్య గంగరపు.మధు యూత్ నాయకులు అంగోతూ.శంకర్ దేవేందర్ జయరాం గిరిగాని.భారత్ దంతలపెల్లి.వెంకన్న బాణోతు. సంఘ్య పొడిషెట్టి.ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఎలక్ట్రిక్ బస్సుల నిర్వహణకు ప్రతిపాదనలు పంపండి

- సిడిఎంఏ డా.టి కే శ్రీదేవి
- కేంద్ర ప్రభుత్వ "పిఎం ఈ-బస్ సేవా పథకం" పై వీడియో కాన్ఫరెన్స్
- వరంగల్ నుండి పాల్గొన్న కమిషనర్





**వరంగల్ బ్యూరో, ఫిబ్రవరి 17 (జనంసాక్షి) :** ఎలక్ట్రిక్ బస్సుల నిర్వహణకు ప్రతిపాదనలు పంపాలని కమిషనర్ డైరెక్టరేట్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ (సిడిఎంఏ) డా.టి కే శ్రీదేవి అన్నారు. సోమవారం హైదరాబాద్ సిడిఎంఏ కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఎలక్ట్రిక్ బస్సుల కేటాయింపు, నిర్వహణ పై వీడియో కాన్ఫరెన్ ద్వారా మాట్లాడారు. జిడబ్ల్యు ఎంసీ నుండి బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే వివిధ విభాగాలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సిడిఎంఏ మాట్లాడుతూ భారత ప్రభుత్వం పిఎం ఈ-బస్ సేవా పథకంలో భాగంగా హైదరాబాద్ తర్వాత రెండవ పెద్ద నగర మైన వరంగల్ కు జనాభా ప్రాతిపాదికన 100 ఎలక్ట్రిక్ బస్సులను నిర్వహణ కోసం బల్దియా కు అందజేయనున్నదని, జీడబ్ల్యు ఏంసితో పాటు ఆర్‌టీసి, ఎన్‌పిడిసి ఎల్, హన్మకొండ వరంగల్ జిల్లా లకు చెందిన రవాణా శాఖ అధికారులు సమన్వయంతో ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపిస్తే రాష్ట్ర ప్రభుత్వం ద్వారా కేంద్ర ప్రభుత్వానికి సమర్పించడం జరుగుతుందని, ఇందుకోసం సూచించిన విభాగాలు సమన్వయం చేసుకుంటూ సమగ్ర వివరాలతో ప్రతిపాదనలు రూపొందించి పంపాలని సిడిఎంఏ కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ రీజనల్ మేనేజర్ బాలు నాయక్, ఎన్పిడిసిఎల్ ఎస్ఈ మధుసూదన్, బల్దియా ఎస్ ఈ ప్రవీణ్ చంద్ర, వరంగల్ ఆర్టీవో శోభన్ బాబు, హనుమకొండ ఆర్టీఓ వేణుగోపాల్, బల్దియా ఇన్చార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, బల్దియా ఈ ఈ మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# సంత్ సేవాలాల్ మార్గం ఆదర్శనీయం

- పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి



**పరకాల, ఫిబ్రవరి 17 (జనంసాక్షి):**బంజారాల ఆరాధ్య దైవం శ్రీ సంతు సేవాలాల్ మహారాజ్ మార్గం ఆదర్శనీయమని పరకాల శాసన సభ్యుడు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు.సోమవారం సంగెం మండల కేంద్రంలో నిర్వహించిన బంజారాల ఆరాధ్య దైవం, సంఘ సంస్కర్త శ్రీ శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 286 జయంతి ఉత్సవాల కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం సేవాలల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి,గిరిజన సాంప్రదాయాల ప్రకారం ఉత్సవ నిర్వహణ కమిటీ, కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి బొగ్ బండార్ సమర్పించారు.అంతకుముందు లంబాడి నృత్యం, ఆటపాటలతో సేవాలాల్ ఉత్సవాలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బంజారాల ఆరాధ్య దైవం సేవాలాల్ మహారాజ్ గారి జయంతి శుభాకాంక్షలు తెలిపారు.బంజారా జాతికి ఆధ్యాత్మిక మార్గదర్శిగా శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ గారు నిలిచారని తెలిపారు.

జంతుబలులు, మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా గిరిజనులను చైతన్య పరిచిన నేత సంత్ సేవాలాల్ మహారాజ్ అని,ఆయన ఆశయాలను సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు తీసుకువెళ్తుందనీ అన్నారు. త్యాగధనుడైన శ్రీ సేవాలాల్ బంజారాల ఆరాధ్య దైవంగా విశ్వాసాన్ని పొంది, సద్గురు సంత్ శ్రీ సేవాలాల్ మహారాజుగా పేరుగాంచి, దేశ విదేశాలలోని బంజారాలచే నిత్యం భోగ్ బండారాతో పూజించబడుతున్నాడని అన్నారు.బాల్యం నుండే సేవా భావము కలిగి, శాకాహారిగా, బ్రహ్మచారిగా, సంఘసంస్కర్తగా, బంజారాలో సంస్కరణకు ఎన్నో బోధనలతో బంజారాలో మనోధైర్యాన్ని పెంచారని, బంజారా జాతి ఉన్నతికి తన జీవితాన్ని అంకితం చేసిన యుగ పురుషుడిగా పేరుగాంచారని తెలిపారు. సేవాలాల్ దేవాలయానికి సంగెం మండల కేంద్రంలో భూమిని కేటాయిస్తామని, ఉత్సవాల నిర్వహణకు పరకాల నియోజకవర్గానికి రాష్ట్ర ప్రభుత్వం 3 లక్షల 30 వేల నిధులు వెచ్చించినదని, బంజారా సోదరులు వీరంతా భూమిని, కష్టాన్ని, ధర్మాన్ని నమ్ముకున్నవారు అని అన్నారు.అట్టడుగు వర్గాల అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేసిన మహొన్నత వ్యక్తి శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ అని, గిరిజన హక్కుల కోసం అనేక పోరాటాలు చేశారని, వారి కృషి మరువలేనిది అన్నారు.గిరిజనులకు సంబంధించిన హక్కులను రక్షించడానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ముందు ఉంటుందని, ప్రతి ఒక్కరూ ఆయన అడుగుజాడల్లో నడుస్తూ జాతి ఐక్యత అభివృద్ధి కోసం కృషి చేయాలని అన్నారు.పండుగ వాతావరణం మధ్య వేడుకలు జరుపుకోవడం ఆనందాన్ని ఇచ్చిందని, కాంగ్రెస్ ప్రభుత్వం బంజారుల అభివృద్ధికి కట్టు బడి ఉందన్నారు. గిరిజన తండాల్లో మౌలిక వసతులు కల్పిస్తామన్నారు.

# టిఎన్జీవోస్ యూనియన్ డైరీ క్యాలెండర్ ఆవిష్కరణ

- ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్



**ములుగు ప్రతినిధి, ఫిబ్రవరి 17, (జనంసాక్షి) :** టిఎన్జీవోస్ యూనియన్ ములుగు జిల్లా అధ్యక్షులు పోలు రాజు అధ్యక్షతన జరిగిన టిఎన్జీవోస్ యూనియన్ ములుగు జిల్లా డైరీ, క్యాలెండర్ 2025 ఆవిష్కరణ కార్యక్రమం కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించగా ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఐఏఎస్, అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ ఎం సంపత్ రావుతో కలిసి పాల్గొని డైరీ మరియు క్యాలెండర్ ఆవిష్కరించడం జరిగింది. అదేవిధంగా నాలుగవ తరగతి ఉద్యోగుల క్యాలెండర్,మహిళా విభాగం కాలెండర్ ను ఆవిష్కరించడం జరిగింది. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టే ప్రతి సంక్షేమ పథకాన్ని ప్రజల వద్దకు తీసుకెళ్లడంలో ములుగు జిల్లా ఉద్యోగులు ప్రముఖ పాత్ర పోషిస్తున్నారని, ములుగు జిల్లా అభివృద్ధిలో వారి పాత్ర కృషి అమోఘమని కొనియాడారు. అంతేకాకుండా చిన్న స్థాయి ఉద్యోగి నుండి అధికారుల వరకు చిన్న పెద్ద అనే తేడా లేకుండా అందరూ కలిసికట్టుగా పని పనిచేస్తేనే సంక్షేమ ఫలాలు ప్రజలకు అందుతాయని అందరూ బాధ్యతాయుతంగా పనిచేయాలని వారు తెలిపారు. ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడంలో టీఎన్జీవోస్ యూనియన్ ముఖ్య భూమిక పోషిస్తున్నదని, ఉద్యోగులకు ఏ చిన్న సమస్య వచ్చినా సంఘం నాయకులు తమ దృష్టికి తీసుకురావాలని వారు తెలిపారు. జిల్లా అధ్యక్షులు పోలు రాజు మాట్లాడుతూ కలెక్టర్ ముఖ్య అతిథిగా విచ్చేసి డైరీ, క్యాలెండర్ ఆవిష్కరించినందుకు, వారు సంఘం మీద చూపిస్తున్న అభిమానానికి, యూనియన్ కార్యక్రమాలకు భవనాన్ని కేటాయించడం కొత్త భవనానికి నిధులు మంజూరు చేసినందుకు కలెక్టర్‌కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మేడి చైతన్య, అసోసియేట్ అధ్యక్షులు భూక్య లాల్ నాయక్, కోశాధికారి ఏ కుమారస్వామి,జిల్లా కార్యవర్గ సభ్యులు, మహిళా విభాగం అధ్యక్ష కార్యదర్శులు వారి నూతన కార్యవర్గ సభ్యులు మరియు నాలుగు యూనిట్ల అధ్యక్ష కార్యదర్శులు మరియు ఫోరం అధ్యక్ష కార్యదర్శులు నాలుగవ తరగతి మరియు అంగన్వాడీ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు



**చెన్నారావుపేట, ఫిబ్రవరి 17(జనంసాక్షి):** బిఆర్ఎస్ అధినేత, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చెన్నారావుపేట మండల కేంద్రంలో కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అరటి పండ్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల సీనియర్ నాయకులు బాల్నె వెంకన్న, మాజీ జడ్పిటిసి బానోత్ పత్తి నాయక్, మాజీ జిల్లా పరిషత్ కో ఆప్షన్ సభ్యులు మహమ్మద్ రఫీ, మండల మాజీ కో ఆప్షన్ సభ్యులు మహమ్మద్ అబ్దుల్ గఫార్, మాజీ సర్పంచ్ లు కుండె మల్లయ్య, అనుముల కుమారస్వామి, హంస విజయరామరాజు, అమీనాబాద్ సొసైటీ చైర్మన్ మురహరి రవి, నమిండ్ల సురేష్, గ్రామ అధ్యక్షులు కందకట్ల సాంబయ్య, జున్నుతుల మహేందర్ రెడ్డి, కుసుమ నరేందర్, నర్మెట్ట సాంబయ్య, సాదు నర్సింగరావు, ములుక సాంబయ్య, మూడు రమేష్, బోడ మురళి నాయక్, గట్ల కృష్ణయ్య, కుసుమ నరేందర్, ఎడ్ల మల్లయ్య, అడుప అశోక్, పింగిలి లక్ష్మారెడ్డి, నర్మెట్ట సాంబయ్య, పోలెపల్లి రమేష్, మేకల సదానందం, బండి ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటి కేక్ కట్ చేసి



**ఖానాపూర్ ఫిబ్రవరి 17 (జనంసాక్షి) :** మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. సోమవారం కేసీఆర్ జన్మదిన వేడుకలు పురస్కరించుకొని నియోజకవర్గ ఇన్చార్జి జాన్సన్ నాయక్ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహించారు. జాన్సన్ నాయక్ క్యాంపు కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటి అక్కడి నుండి తెలంగాణ తల్లి చౌరస్తా లో తెలంగాణ తల్లికి పూలమాలలు వేసి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేసి జాన్సన్ నాయక్ మాట్లాడారు. తెలంగాణ సాధనలో ప్రధాన భూమిక పోషించి రాష్ట్ర ఆవిర్భావ అనంతరం 10 సంవత్సరాల పాటు ముఖ్యమంత్రిగా కొనసాగి బంగారు తెలంగాణకు బాటలు వేసిన కేసిఆర్ మరోసారి పదవిలోకి రావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు రాజ్ గంగన్న, పట్టణ శాఖ అధ్యక్షుడు గౌరీకర్ రాజు, స్థానిక నాయకులు శనిగారపు శ్రవణ్ కుమార్, తోట సుమిత్, నారాయణ, రాజన్న, రాజేశ్వర్, గోవింద్ లతోపాటు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బైక్‌తో చెట్టును డికొట్టి యువకుడు దుర్మరణం



**సారంగాపూర్, ఫిబ్రవరి 17 (జనంసాక్షి) :**చెట్టును ఢీకొట్టిన సంఘటనలో ఒకరి మృతిచెందగామరొకరికి తీవ్ర గాయాలు అయిన సంఘటన సారంగాపూర్ మండలంలోని చించొలి (బి) గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ధని గ్రామానికి చెందిన కొప్పుల సాయన్న, అయిటి మహేందర్ ద్విచక్ర వాహనంపై గ్రామానికి వెళ్తున్నారు. బైక్ అదుపుతప్పి చెట్టును ఢీ కొట్టడంతో సాయన్న మృతిచెందగా.. మహేందర్ తీవ్ర గాయాలయ్యాయి. ఘటనాస్థలానికి పోలీసులు చేరుకున్నారు ఇంకా పూర్తి వివరాలు తెలియవలసి ఉంది.

# భవన నిర్మాణ నిబంధనలు పాటిస్తేనే అనుమతులు

- భవన నిర్మాణాలకు అనుమతుల జారీ కోసం క్షేత్ర స్థాయిలో పరిశీలన





**వరంగల్ ఎంజీఎం, ఫిబ్రవరి 17(జనంసాక్షి):**భవన నిర్మాణ నిబంధనలు పాటిస్తేనే అనుమతులు జారీ చేస్తామని బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే స్పష్టం చేశారు. నూతన భవనాల నిర్మాణాలకు అనుమతుల మంజూరు బడా భవన నిర్మాణాలకు ఆక్యుపేన్సి సర్టిఫికెట్ ల జారీకై సోమవారం కమిషనర్ నగర పరిధి లోని సుబేదారి ప్రాంతం లోగల పోస్టల్ కాలనీ ప్రకాశ్ రెడ్డి పేట ప్రాంతంలో గల లోటస్ కాలనీ ఖాజీపేట ప్రాంతం లో క్షేత్ర స్థాయిలో పర్యటించి నమోదు చేసిన వివరాలను కొలతలు వేసి పరిశీలించారు.ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ టిఎస్-బీపాస్ ద్వారా భవన నిర్మాణాల అనుమతులకోసం దరఖాస్తు చేసిన నేపథ్యం లో సూచించిన ధృవ పత్రాలు నమోదు చేసి నిబంధనలు పాటిస్తే చట్టం కు లోబడి అనుమతులు మంజూరు చేస్తామని నిబంధనలు ఉల్లంఘించే వారికి అనుమతులు ఇవ్వడం జరగదని కమిషనర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇన్చార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, ఏసిపిలు యెర్షాద్,రజిత తదితరులు పాల్గొన్నారు.

